క్లుప్తంగా

లబ్ధిదారుకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన కల్లెపు శ్రీనివాస్‌కు మంజూరైన రూ.1.50 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మాజీ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి చొరవతో శ్రీనివాస్‌కు సీఎంఆర్ ఎఫ్ చెక్కు మంజూరైందని తెలిపారు. ఎమ్మెల్సీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

15న మండల సర్వసభ్య సమావేశం

శాయంపేట : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈనెల 15న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి హాజరౌతారని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

6న ధర్నా.. వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



ఎల్కతుర్తి : సీపీఐ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 6న తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆ పార్టీ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు స్థానిక బస్టాండ్ సమీపంలో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ, భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలని, అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కర్రె లక్ష్మణ్, రాజ్‌కుమార్, తండ మొండయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ సభ



దామెర : ఈనెల 7న వరంగల్‌లోని ఓసిటీ మైదానంలో ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ సభ నిర్వహించనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నరేశ్ మాట్లాడారు. సమాజంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను నిర్మూలించి సామాజిక సమానత్వం సాధించేందుకు 29 ఏళ్లుగా పోరాడుతున్నట్టు తెలిపారు. 7న అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఎగరేయాలని సూచించారు. సభకు మాదిగ, ఉపకులాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు జిల్లెళ్ల మురళీ, నాయకులు కడార్ల నవీన్, అంకిల్ల రాజు, ఈసంపల్లి రాజు, చింతం హరీశ్, ఎడ్ల చిరంజీవి, పాల్సన్, సుధీర్, బాబు పాల్గొన్నారు.

'వర్గీకరణ'కు ప్రధాని హామీ ఇవ్వాలి



ఐనవోలు : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదిస్తామంటూ ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని వెంకటాపూర్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ వేడుకను వరంగల్‌లోని ఓసిటీ మైదానంలో నిర్వహిస్తామని చెప్పారు. ఆ సందర్భంగా తలపెట్టిన సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాదిగ, ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ నాయకుడు బొక్కల నారాయణ, మండల నాయకులు కట్కూరి ప్రవీణ్, మాదాసి చేరాలు, కరుణాకర్, మారపల్లి సురేందర్, భిక్షపతి, సుధాకర్, బొక్కల సుఖేందర్, రడపాక భాస్కర్, రాకేశ్, ఎం.భాస్కర్, బిషప్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : నివాళులర్పిస్తున్న నాయకులు



పరకాలలో..



శాయంపేటలో..



దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

ఐనవోలు : ఏఐకేఎస్, జీఎంపీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, ముల్కలగూడెం సర్పంచ్ బండి పర్వతాలు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. పాలకులు ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా నాయకుడు రాజారపు రాజు, మండల నాయకులు పిడుగు దయాకర్, నల్లబెట్ట చిన్నరాజు, శ్రీకాంత్, కొంరయ్య, నాగరాజు, బాబురావు, శ్రీను, కుమార్ పాల్గొన్నారు.

పరకాల : పట్టణంలోని అమరధామంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు, తెలంగాణ కురుమ యువ చైతన్య సమితి నాయకులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోరె రమేశ్, జిల్లా మాజీ అధ్యక్షుడు కంచ రవి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పోతరాజు భాస్కర్, కురుమ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, మండల అధ్యక్షుడు గొట్టె అజయ్, నాగారం ఆలయ కమిటీ చైర్మన్ కుండ భద్రయ్య, చిట్టి శ్రీనివాస్, నరిగె తిరుపతి, ఈర శ్రీనివాస్ పాల్గొన్నారు.



దామెరలో..



ఎల్కతుర్తి : ముల్కనూరులో..

విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

పరకాలలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ కురుమ యువ చైతన్య సమితి జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ గొట్టె అనిల్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తద్వారా తెలంగాణ తొలి అమరుడికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.

శాయంపేట : మండలంలోని పెద్దకొడెపాక శివారులోని సర్వే నంబర్ 63లో నివాసం ఉంటున్న గుడిసెవాసుల సమక్షంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఐక్యపోరాటాలు నిర్మించి పేదలకు ఇళ్ల స్థలాలను సాధిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు అనుకూరి అశోక్, మారపల్లి క్రాంతికుమార్, రమాదేవి, బహుజన సంఘం నాయకులు మొగ్గం సుమన్, కేతపాక ప్రసాద్, సంపత్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని ఓగ్లాపూర్ గ్రామ సమీపంలోని భూపోరాట కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా సమితి సభ్యుడు కొట్టెపాక రవి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అంబి సాంబయ్య, దండు భాస్కర్, రాజేశ్, ప్రమీల, వేల్పుల అఖిల, గుడికందుల శివకుమార్, మాధురి, కృష్ణ యాదవ్, పేరాల అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమురయ్య చిత్రపటానికి మాజీ జెడ్పీటీసీ బొజ్జపూరి అశోక్ ముఖర్జీ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు గోదల సంపత్, అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు ఆదరి రవీందర్, కొమురయ్య, శ్రీనివాస్, సదానందం, నాగరాజు, మల్లికార్జున్, ఉదయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన

- మాజీ ఎమ్మెల్యే అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

ఎల్కతుర్తి : కాంగ్రెస్‌తోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని ఆ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. 'పల్లెపల్లెకు ప్రవీణన్న, గడపగడపకు కాంగ్రెస్' నినాదంతో చేపట్టిన కార్యక్రమాన్ని మండలంలోని ఇందిరానగర్‌లో మంగళవారం నిర్వహించారు. తొలుత గ్రామంలోని కూడలిలో పార్టీ జెండాను ప్రవీణ్‌రెడ్డి ఎగరేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను వివరించేలా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ మోసపూరిత విధానాలతో ప్రజలు విసిగిపోయారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందిందన్నారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించనున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తామని, రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని, వంట గ్యాస్ సిలిండర్‌ను రూ.500లకే అందిస్తామని, మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఇతర హామీలూ అమలు చేస్తామని తెలిపారు. కర్ణాటక తరహాలో సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె సంతాజీ, నాయకులు ముప్పు మహేందర్, హింగె శ్రీకాంత్, మండ సుమన్‌గౌడ్, చల్లా మల్లారెడ్డి, ఇలిగేటి ఇంద్రసేనారెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో ఊరట.. విత్తనాలకు పరుగులు

పరకాల/శాయంపేట : వర్షాకాలం ప్రారంభమైనా సరైన వర్షపాతం నమోదు కాని ప్రస్తుత పరిస్థితిలో పరకాల, శాయంపేట మండలాల్లో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం రైతులకు ఊరట కల్పించింది. రైతులు పత్తి విత్తనాల కోసం ఫర్టిలైజర్ షాపులకు పరుగులు తీసిన పరిస్థితి నెలకొంది. పరకాల, శాయంపేట మండలాల్లోని ఫర్టిలైజర్ షాపుల వద్ద రైతుల సందడి కనిపించింది. మృగశిర, ఆరుద్ర కార్తెలో వర్షాలు కురిసి వ్యవసాయ పంట భూములు మొత్తం చల్లబడిన క్రమంలో పత్తి విత్తనాలు మొలకెత్తుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సరైన వర్షాలు కురవకపోవడంతో కాలం నెల రోజుల పాటు వెనక్కి వెళ్లిందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే పునర్వసు, ఆశ్లేష నక్షత్రాల్లో వర్షాలు సమృద్ధిగా కురిస్తే చెరువులు నిండుతాయన్న ఆశల్లో రైతులు ఉన్నారు. చెరువులు నిండితే నాట్లు ప్రారంభమవుతాయని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎట్టకేలకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో రైతుల కళ్లల్లో ఆనందం నెలకొంది. ఈసారైనా పంటలు బాగా పండి అధిక లాభాలు రావాలని రైతన్నలు ఆశిస్తున్నారు.



శాయంపేట : ఫర్టిలైజర్ షాపు వద్ద రైతులు

విద్యుత్ ప్రమాదాల నివారణే ధ్యేయం

పరకాల/ఆత్మకూరు/దామెర : విద్యుత్ ప్రమాదాల నివారణే ధ్యేయంగా పరకాల డివిజన్ వ్యాప్తంగా పనులు చేపట్టినట్టు ఆ శాఖ డీఈ సామ్యానాయక్ తెలిపారు. పరకాలలో ఏడీఈ దేవేందర్, ఏఈ సత్యనారాయణతో, ఆత్మకూరు మండలంలోని మల్లక్కపేట, లింగమడుగుపల్లె, నీరుకుళ్ల గ్రామాల్లో జరుగుతున్న పనులను ఏడీఈ దేవేందర్‌తో కలిసి, దామెర మండలంలోని దమ్మన్నపేటలోని డీఈ సామ్యానాయక్ పర్యవేక్షించి మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా, ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన చోట మరమత్తులు చేపట్టినట్లు తెలిపారు. నాలుగు రోజులుగా విద్యుత్ లూజ్‌లైన్లను సరిచేయడంతోపాటు వంగిన స్తంభాల మరమత్తు చేస్తున్నట్టు చెప్పారు. విద్యుత్ సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేస్తే తక్షణమే సిబ్బందిని అప్రమత్తం చేసి పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమాల్లో ఆత్మకూరు ఏఈ రవికుమార్, ఏడీఈ జే.దేవేందర్, దామెర ఏఈ గుర్రం రమేశ్, సర్పంచ్ పుల్యాల రాణి రఘుపతిరెడ్డి, లైన్ ఇన్స్‌పెక్టర్లు, లైన్‌మెన్లు, జేఎల్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.



పరకాలలో పనులను పరిశీలిస్తున్న డీఈ సామ్యానాయక్, తదితరులు

విద్యార్థికి నీట్‌లో స్టేట్ 310వ ర్యాంకు



పరకాల : జాతీయ స్థాయి మెడికల్ విద్య అభ్యసించేందుకు నిర్వహించే నీట్‌లో పట్టణానికి చెందిన విద్యార్థి బలభద్ర నాగమనీష్‌కు స్టేట్ 310వ ర్యాంక్ లభించింది. ఈ సందర్భంగా నాగమనీష్ మీడియాతో మంగళవారం మాట్లాడాడు. పరకాలలోని జెడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న తన తండ్రి విద్యాసాగర్, మల్లక్‌పేట స్కూల్‌లో ఎస్జీటీగా పని చేస్తున్న తల్లి గీతారాణి ప్రోత్సాహంతో ఉత్తమ ర్యాంక్ సాధించినట్లు తెలిపాడు. నాగమనీష్ 720 మార్కులకు గాను 634 సాధించడం గర్వంగా ఉందని విద్యాసాగర్-గీతారాణి దంపతులు హర్షం వ్యక్తం చేశారు.

'బీఏఎస్'కు దరఖాస్తు చేసుకోండి

శాయంపేట : మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ (బీఏఎస్)కు ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మామిడి పృథ్వీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2023-24 విద్యాసంవత్సరానికి గాను ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద విద్యను అందించనుందని పేర్కొన్నారు. ఒకటో తరగతిలో 87, 5వ తరగతిలో 88 సీట్లు కేటాయించినట్టు వివరించారు. ఆసక్తి, అర్హల కలిగిన విద్యార్థులు ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు.

మొరం అక్రమ తరలింపును అరికట్టాలి

దామెర : మండలంలోని కోగిల్వాయి గ్రామంలోని చంద్రగిరి గుట్ట సమీపంలో కొనసాగుతున్న మొరం అక్రమ తరలింపును అరికట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామానికి చెందిన యాదవ కులస్తులు, రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. అనంతరం ఆందోళనకారులు మీడియాతో మాట్లాడారు. గుట్టల సమీపంలోని అసైన్డ్ భూమిలో గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు జేసీబీతో మొరం తోడుతూ టిప్పర్ల ద్వారా నగరానికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. భారీగా తవ్వకాలు చేపట్టడంతో గుంతలు ఏర్పడి వాటిల్లో నీరు నిలిచి సమీపంలోని పంటలు జాలువారి నష్టం వాటిల్లుతోందని చెప్పారు. అలాగే పశువులు ప్రమాదవశాత్తు గుంతల్లో పడి మృతి చెందే ప్రమాదం ఉందన్నారు. తవ్వకాలతో గుట్ట చుట్టూ ఉన్న దారి లేకుండా పోయిందని ఆందోళన వెలిబుచ్చారు. అయినా ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి మొరం అక్రమ తరలింపును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమేశ్, రాజేందర్, అయిలయ్య, కొమురయ్య, యాదవ సంఘం కులపెద్దలు, రైతులు పాల్గొన్నారు.



కోగిల్వాయిలో ఆందోళన చేస్తున్న రైతులు

ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేత



ఎల్కతుర్తి : నోటీస్ అందజేస్తున్న జీపీ ఉద్యోగులు



కమలాపూర్‌లో..

ఎల్కతుర్తి : తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈనెల 6 నుంచి తలపెట్టిన సమ్మెకు సంబంధించిన నోటీస్‌ను ఎంపీడీఓ తూర్పాటి సునీతకు జీపీ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడెల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా చెల్లించాలని, పీఆర్సీ నిర్ణయం మేరకు కనీస బేసిక్‌ను రూ.19 వేలుగా చేయాలని, జీఓ నంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,800లు వేతనం ఇవ్వాలని, కారోబార్లకు, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, జీఓ నంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6న తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని జీపీ ఉద్యోగ కార్మికులను కోరారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది సునీల్, శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్, భిక్షపతి, కరుణాకర్, సాంబయ్య, కిష్టయ్య, ఐలయ్య, కొమురయ్య, కుమారస్వామి, రాములు పాల్గొన్నారు.

కమలాపూర్ : గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6 నుంచి తలపెట్టిన సమ్మెకు సంబంధించిన నోటీసును ఎంపీడీఓ పల్లవి, ఎంపీఓ విమలకు మండల గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సంఘం నాయకులు అందజేశారు. అనంతరం సంఘం మండల అధ్యక్షుడు అయిలయ్య మాట్లాడారు. సమస్యలను వివరించారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి వరికోలు రాజయ్య, ఉపాధ్యక్షుడు గిన్నారం రమేశ్, సహాయ కార్యదర్శి ఓ.అరుణ, సలహాదారు మాట్ల స్వామి, కోశాధికారి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు గడియారాలు, డస్ట్ బిన్స్ బహూకరణ



నడికూడ : మండలంలోని చర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు, అంగన్‌వాడీ సెంటర్‌కు హనుమకొండకు చెందిన సాయి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు వేముల ప్రభావతి విజేందర్ మంగళవారం రూ.3 వేలు విలువైన 7 గోడ గడియారాలు, డస్ట్ బిన్స్ బహూకరించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడారు. కాలం విలువను తెలిపేలా గడియారాలను అందించినట్టు తెలిపారు. విద్యార్థులు సమయాన్ని ప్రణాళికాయుతంగా వినియోగించుకుని చదువుల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అచ్చ సుదర్శన్, పోలంపల్లి విజేందర్, బాబురావు, పరిషవేణి జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు భీముడు లక్ష్మీ, నందిపాటి సంధ్య, ఆయాలు అరుణ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని సభను విజయవంతం చేయండి



శాయంపేట : మాట్లాడుతున్న కీర్తిరెడ్డి



ఆత్మకూరు : మాట్లాడుతున్న ప్రసాద్

శాయంపేట : హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 8న తలపెట్టిన ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేశ్వర్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కాజీపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వస్తున్న ప్రధానికి శ్రేణులు ఘనస్వాగతం పలకాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు భట్టు రవి, జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, ఉప్పు రాజు, కానుగుల నాగరాజు, కొత్తపల్లి శ్రీనివాస్, నరిహరిశెట్టి రామకృష్ణ, మహేశ్, మంద సురేశ్, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ మాట్లాడారు. సభకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, అభిమానులు, యువత హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆ పార్టీ సీనియర్ నాయకుడు, అగ్రంపహాడ్ మాజీ సర్పంచ్ గుల్లపల్లి వెంకన్నను సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ ఆర్‌టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రావణ్‌కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గట్టు వేణు, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి రవి, మండల అధ్యక్షుడు సదానందం తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్ అకాల మృతి తీరని లోటు

- మాలమహానాడు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

ఆత్మకూరు : తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ అకాల మృతి తీరని లోటని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నర్సింహస్వామి అన్నారు. సాయిచంద్ మృతికి నివాళిగా ఆ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహస్వామి మాట్లాడారు. సాయిచంద్ పాటలతో తెలంగాణ ప్రజలను ఉద్యమ బాటలో నడిపించడానికి ఎనలేని కృషి చేశాడని తెలిపారు. సాయిచంద్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో నిర్వహించకపోవడం దళిత సమాజాన్ని అవమానపర్చడమేనని చెప్పారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి వంగేటి ప్రభాకర్, జిల్లా నాయకులు తుప్పరి రమేశ్, పసుల లక్ష్మీనారాయణ, ఆత్మకూరు మండల అధ్యక్షుడు కిన్నెర ప్రేమ్‌చంద్, యూత్ మండల అధ్యక్షుడు సిరిమిళ్ల ప్రేమ్‌కుమార్, నాయకులు కిన్నెర రాజు, వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు వంగేటి సత్యం, వేణు, రవికుమార్, పసుల స్వామి, నాయకులు తుప్పరి ప్రభాకర్, శ్రీను, శంకర్, విజయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నర్సింహస్వామి, తదితరులు

మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

ఐనవోలు : మండల కేంద్రంలోని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు నివాసంలో ఆయనతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. అనంతరం మార్నేని రవీందర్‌రావు మాట్లాడారు. దయాకర్‌రావు ఎమ్మెల్యేగా, మంత్రిగా 35 ఏళ్లుగా జిల్లా ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తూ ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి, పార్టీ మండల అధ్యక్షుడ పోలెపల్లి శంకర్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ మునిగాల సమ్మయ్య, సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్‌రావు, మండల నాయకుల బుర్ర రాజశేఖర్, మిద్దెపాక రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

ఐనవోలు : ఇసుక అక్రమ రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై గుగులోతు వెంకన్న తెలిపారు. మండలంలోని నందనం ఆకేరు వాగు పరిసర ప్రాంతాలతోపాటు కక్కిరాలపల్లిలోని మట్టిని ఫిల్టర్ చేసే యూనిట్లపై పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 4 ఇసుక ట్రాక్టర్లను, ఫిల్టరింగ్ చేసే మోటార్‌ను, పైపు, విద్యుత్ వైరు, తదితర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై కేసు నమోదు చేశారు.



ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

బీజేపీ జిల్లా అధ్యక్షురాలి జన్మదిన వేడుకలు



పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

ధర్మసాగర్ (వేలేరు) : మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజు, సీనియర్ నాయకుడు వెన్నం సంతోశ్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాజమౌళి, కురపాటి శ్రీనివాస్, సీత సంపత్, నాయకులు దొంతు లక్ష్మినారాయణ, కీర్తి సురేశ్, జక్కిరెడ్డి మల్లారెడ్డి, లకావత్ రవి, మాలోతు రాజు, మురావత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.